264) మలహరి పెద తిరుమలాచార్య కృతి

ప॥ సంకెలేక తలచిన జాణలకు । సంకీర్తనమె పో సర్వశాంతి ॥

చ॥ భవహరమగు శ్రీపతి నామమె । జవకట్టి తలచితే జన్మశాంతి ।
తవిలి హరిపూజ తాజేయుటె । కువలయమున నిదిగో గృహశాంతి ॥

చ॥ అంది ధృవవరదుడ యనినదె । కందువైన సర్వగ్రహశాంతి ।
యిందు రవినయనుని నెరుగుటె । చందమైనదిదివో నక్షత్రశాంతి ॥

***



***

చ॥ భావించి యనంతుని బలుకుటె । కావించిన దిదివో కాలశాంతి ।
శ్రీవేంకటనాథుని చేరుటె । దేవ మానవులకును దేహశాంతి ॥